# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME :115 EDITOR:CHERUKU UPENDAR, DATE : THURSDAY 31 AUGUST 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 115 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : గురువారం 31 ఆగస్టు 2023 పేజీలు : 4 వెల : 5/-


### విక్రమ్ ల్యాండర్ ఫొటోని

## షేర్ చేసిన ప్రజ్ఞాన్ రోవర్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

చంద్రయాన్ 3 కి సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఇచ్చింది ఇస్రో. చంద్రుడి సౌత్‌పోల్‌పై ల్యాండ్ అయ్యి అక్కడి నుంచి డేటాని పంపిస్తున్న ప్రజ్ఞాన్ రోవర్ ల్యాండర్ విక్రమ్‌ని ఫొటో తీసి పంపింది. నావిగేషన్ కెమెరాతో ఈ ఫొటో



మిగతా 2లో...

## రాఖీ వేడుకల్లో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ రాఖీ శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. 'సోదరీ సోదరుల మధ్య బంధాన్ని చెప్పే రక్షాబంధన్ మన సంస్కృతికి ప్రతిబింబం. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహాన్ని, సామరస్యాన్ని పెంచుతుందని భావిస్తున్నాను' అని పోస్ట్ చేసారు.. తన కార్యాలయంలో ఢిల్లీ స్కూల్ బాలికలతో ప్రధాని మోదీ రాఖీ వేడుకల్లో పాల్గొన్నారు.



# నిరాశలో.. గులాబీ ఆశావహులు

### టిక్కెట్ దక్కని నేతలు గోడ దూకేందుకు ప్లాన్



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

అసెంబ్లీ ఎన్నికల టికెట్ల ప్రకటనతో అధికార బీఆర్ఎస్ పార్టీలో అసమ్మతి భగ్గుమంటుంది. కేసీఆర్ ప్రకటించిన ఫస్ట్ లిస్ట్‌తో టికెట్ ఆశావాహులు తీవ్ర నిరాశలో ఉన్నారు. సిట్టింగ్‌లకే కేసీఆర్ మెజార్టీ టికెట్లు కేటాయించడంతో నియోజకవర్గాల్లోని సెకండ్ క్యాడర్ సైతం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టికెట్ దక్కని నేతలు గోడ దూకేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. ఇక, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు వచ్చే ఎన్నికల్లో తన కొడుక్కి టికెట్ ఆశించాడు. మెదక్ సెగ్మెంట్ నుండి కొడుకుని బరిలోకి దించాలనుకున్నాడు. అయితే, మెదక్ సీటును మరోసారి సీఎం కేసీఆర్ సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికే కేటాయించారు. తన కొడుక్కి టికెట్ రాకుండా మంత్రి హరీష్ రావే అడ్డుకున్నాడని ఎమ్మెల్యే మైనంపల్లి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మెదక్‌లో హరీష్ రావుకు ఏం పని అని.. హరీష్ రావుకు తన తడాఖా ఏంటో చూపిస్తానని తిరుమల వెంకటేశ్వరుడి సాక్షిగా మైనంపల్లి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో అగ్రనేత, మంత్రి అయిన హరీష్ రావుపై ఎమ్మెల్యే మైనంపల్లి చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్‌లో తీవ్ర దుమారం రేపాయి. ఏకంగా

మిగతా 2లో...

### కేసీఆర్‌తోనే

## తెలంగాణ అభివృద్ధి

### సమైక్య పాలనలో పడ్డ గోసలు ఇప్పుడు లేవు

### - మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



వేల్పూర్- ప్రభాత సూర్యుడు

కేసీఆర్ జనరంజక పాలన,సంక్షేమ కార్యక్రమాలు,బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై మోర్తాడ్ మండలం కేంద్రం, సుంకేట్, షెట్పల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులు, తటస్థులు మరియు వేల్పూర్ మండలం పోచంపల్లి, జానకం పెట్, అక్లూర్ కాంగ్రెస్, బిజెపి ల నుండి మరియు కమ్మర్పల్లి వడ్డెర సంఘం

మిగతా 2లో...

## ప్రజలకు మేలు చేసే మార్పు బీజేపీతోనే సాధ్యం



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో డాక్టర్ దీప, డాక్టర్ వికాస్ రాజ్ చెన్నమనేని దంపతులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. హిందూబంధువులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు. రాఖీ పండుగ కానుకగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు దేశవ్యాప్తంగా ఉన్న అక్కా చెల్లెళ్లకు వంటగ్యాస్ ధరను 200 రూపాయలు తగ్గించారు. ఈ నిర్ణయం ద్వారా ఉజ్వల యోజన లబ్ధిదారులకు సిలిండర్ పై రూ.400 తగ్గుతోంది. బహుశా ఇది దేశ చరిత్రలో మొదటిసారి కావొచ్చు. డాక్టర్ చెన్నమనేని వికాస్, డా. దీప వేములవాడ చుట్టు పక్కల ప్రాంతాల్లో బడుగు, బలహీన వర్గాలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. మరింత సేవ చేయాలనే ఆలోచనతో ఈ రోజు బీజేపీలో చేరారు. వారికి శుభాకాంక్షలు

మిగతా 3లో...

### అమరావతి భూములపై

## సీఐడీ కేసు

### తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

అమరావతి అసైన్డ్ భూముల వ్యవహారంలో సీఐడీ కేసులపై తీర్పు రిజర్వ్ చేసింది ఆంధ్రప్రదేశ్ హైకోర్టు.. అసైన్డ్ భూముల్లో అవకతవకలకు పాల్పడ్డారని చంద్రబాబు, మాజీ మంత్రి నారాయణపై సీఐడీ కేసులు నమోదు చేసిన విషయం విదితమే కాగా.. సీఐడీ కేసులపై గతంలోనే స్టే ఇచ్చింది ఏపీ హైకోర్టు.. తుది విచారణలో భాగంగా ఇరు వర్గాల వాదనలు విన్న ఏపీ హైకోర్టు.. ఈ రోజు తీర్పు రిజర్వ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.. కాగా, అమరావతి అసైన్డ్ భూముల కొనుగోళ్లపై చంద్రబాబు, నారాయణపై నమోదైన సీఐడీ కేసులపై ఏపీ హైకోర్టులో తుది విచారణ సందర్భంగా గతంలో కీలక వాదనలు జరిగాయి.. కేవలం అమరావతిలో ఎస్సీల దగ్గర ఉన్న భూములను తక్కువకు బినామీలతో

మిగతా 2లో...

## జెండా, అజెండా ఖరారు చేయనున్న ఇండియా



ముంబై- ప్రభాత సూర్యుడు

బెంగళూరులో జరిగిన ప్రతిపక్ష పార్టీల రెండవ సమావేశంలో కూటమి పేరును ఇండియా గా నామకరణం చేసిన కూటమి నేతలు తదుపరి ముంబైలో జరిగే సమావేశంలో తాము ఎదుర్కొనే అన్ని విమర్శలకు బదులివ్వాలని భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో వివిధ రాష్ట్రాల్లో పార్టీల మధ్య నెలకొన్న విభేధాలు, రాజకీయ వైరాన్ని మరచి భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని గద్దె దించడమే లక్ష్యంగా ఏకమైన విపక్ష నేతలు.. తమ మాదిరిగానే క్షేత్రస్థాయిలో కార్యకర్తలు కలిసి పనిచేసేందుకు వీలుగా ఉమ్మడి 'జెండా'ను రూపొందించారు. విపక్షాలకు నాయకత్వం లేదు, జెండా లేదు, ఎజెండా అంతకంటే లేదు అంటూ అధికార కూటమి నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఔ.ఆ.ం) నుంచి ఎదురవుతున్న విమర్శలకు బదులివ్వడంతో పాటు తమ ఐక్యతను బూత్

మిగతా 3లో...

## గాంధీభవన్‌లో రచ్చ



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

గాంధీ భవన్‌లో జరిగినటువంటి పీఈసీ సమానవేశంలో వాగ్వాదం జరగడం కలకలం రేపుతోంది. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడం చర్చనీయాంశమవుతోంది. అయితే కాంగ్రెస్ పార్టీలో రెండు టికెట్ల విషయంలోనే ఈ ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింగి. కాంగ్రెస్ తరుఫున ఎమ్మెల్యే అభ్యర్థులగా ఎన్నికల్లో నిలబడేందుకు ఆసక్తి చూపుతున్నటువంటి ఆశావాహుల నుంచి దరఖాస్తులను ఇప్పటికే స్వీకరించారు. అయితే ఈ ఆశావాహుల జాబితాను పరిశీలన చేసేందుకు పీఈసీ కమిటీ మంగళవారం రాజ్‌భవన్‌లో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశం దాదాపు మూడున్నర గంటల పాటు కొనసాగింది. అయితే ఈ సమావేశంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించినటువంటి

మిగతా 2లో...

## సాగుతున్న ఎన్నికల కసరత్తు

### అక్టోబరు 4న తుది జాబితా




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణలో ఎన్నికల కసరత్తు మొదలైంది. మరో మూడు నెలల్లో ఎన్నికలు జరగబోతుండటంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లకు రెడీ అయ్యింది. శాసనసభ ఎన్నికల కోసం అధికారులు కసరత్తు వేగవంతం చేస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్, అన్ని జిల్లాల ఎస్పీలు, సీపీలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి డీజీపీతో ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. పోలింగ్ నిర్వహణ, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ

మిగతా 3లో...

### గజ్వేలు నుంచి

## కేసీఆర్ ఓటమి



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ఉమ్మడి మెదక్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ఏనాడూ ఆయన నియోజకవర్గం గజ్వేల్ ప్రజలకు ముఖం చూపించలేదని బీజేపీ నేతల ఈటల రాజేందర్ విమర్శించారు. ఉమ్మడి మెదక్ జిల్లా పది నియోజకవర్గాలపై సంగారెడ్డిలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ తీరుపై మండిపడ్డారు. ఓట్ల వేసిన పాపానికి మా ఎమ్మెల్యేను చూశాం అనే తృప్తి లేదు అని వారు బాధ పడుతు న్నారన్నారు. ఢిల్లీకి రాజు అయినా తల్లికి కొడుకే

మిగతా 2లో...

## కేసీఆర్‌తోనే
# తెలంగాణ అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

సభ్యులు సుమారు 1000 మంది బుదవారం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ...కొంత మంది డబ్బులు ఇస్తామన్న పోతలేరు..కానీ మీరు స్వచ్ఛందంగా వచ్చి కేసిఆర్ గారికి తనకు మద్దతుగా రావడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. మీ రాకతో తనకు మరింత బలాన్ని పెంచారని వారికి హృదయ పూర్వక స్వాగతం పలికారు. అభివృద్ధి వైపే ఉంటామని రావడం మంచి మార్పుకు నాంది అని అన్నారు. ఎలక్షన్లు రాగానే కొంత మంది ఊర్ల మీద వచ్చి పడి అమలుకు సాధ్యం కానీ హామీలు ఇస్తారని,ఓట్లు డబ్బులో వేసుకున్నాక మొహం చాటేస్తున్నారని అన్నారు. ఉదాహరణ 5రోజుల్లో పసుపు బోర్డు పేరుతో గెలిచిన అర్విందే అని అన్నారు. అట్లాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేసిఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని,సమైక్య పాలనలో పడ్డ గోసలు ఇప్పుడు లేవని తేల్చి చెప్పారు. ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే 1000 కోట్లు ఆర్ అండ్ బి రోడ్లు,100 కోట్ల సి.సి రోడ్లు,100 కోట్లు కుల సంఘ భవనాలు,150 కోట్లతో చెక్ డ్యాం లు నిర్మించామని వెల్లడించారు.రానున్న రోజుల్లో బాల్కొండ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్,బీజేపీ అసత్యాలు నమ్మొద్దని..మోసపోతే గోసపడతామని అన్నారు. కేసిఆర్ వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి పై ప్రతి గ్రామంలో,ప్రతి ఇంట్లో చర్చ జరగాలని కోరారు. కేసిఆర్ సర్కార్ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి గడపకు వివరిస్తూ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయా మండల పార్టీ నాయకులు,ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో రచ్చ

(మొదటిపేజీ తరువాయి)

స్థానాలపై చర్చ జరిగినట్లు సమాచారం.ఇక ఒకే కుటుంబంలో రెండు టికెట్లు ఇచ్చే అంశంపై రేవంత్ రెడ్డి, ఉత్తమ్‌ల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడం ఆందోళన కలగించింది. ఇద్దరు అభ్యర్థుల అంశంపై పీసీసీ అధ్యక్షుడు రేవంత్ ప్రతిపాదన చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి పట్టుబట్టారు. కానీ ఈ ఒకే కుటుంబంలోని ఇద్దరికి టికెట్లు ఇచ్చే విషయంలో తాను ఎటువంటి ప్రతిపాదన చేయనని చెప్పారు. ఈ వ్యవహారం అంతా కూడా హైకమాండ్ చూసుకుంటుందని చెప్పారు. తనను డిక్టేట్ చేయవద్దంటూ రేవంత్ ఉత్తమ్‌తో అన్నారు. దీనివల్ల ఉత్తమ్ ఆగ్రహంతో సమావేశం నుంచి మధ్యలోనే బయటకు వెళ్లిపోయారు. అయితే అభ్యర్థుల విషయంలో ఇప్పటికీ ఎలాంటి స్పష్టత రాకపోగా.. మళ్లీ వచ్చే నెల 2వ తేది మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు.ఇక్కడ మరో విషయం ఏంటంటే కొందరు నేతలు ఉదయ్‌పూర్ తీర్మానాన్ని ఈ సమావేశంలో చర్చకు పెట్టారు. ఈ తీర్మానం ప్రకారం వన్ పర్సన్ ? వన్ పోస్ట్, వన్ ఫ్యామిలీ -వన్ టికెట్ అనే విధానాన్ని అనుసరించాల్సి ఉంటుంది. అయితే ఈ తీర్మానం తమకు వర్తించదని ఉత్తమ్ ఇప్పటికే చెప్పారు. ఫ్యామిలీ మెంబర్ ఐదేళ్ళుగా రాజకీయాల్లో ఉంటే ఈ తీర్మానం వర్తించదని చెబుతున్నారు. తన భార్య ఎమ్మెల్యేగా పనిచేశారని.. కాంగ్రెస్ పార్టీలో చాలా కాలం నుంచి పనిచేస్తున్నారని అన్నారు. ఉదయ్‌పూర్ తీర్మానం తమకు వర్తించదని? ఇద్దరికీ టికెట్ ఇవ్వాలని ఉత్తమ్ డిమాండ్ చేశారు. కానీ రేవంత్ ఈ విషయం హైకమాండ్ చూసుకుంటుందని చెప్పడంతో ఉత్తమ్ కోపంతో సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు.మరోవైపు గతం కొంత కాలంగా రేవంత్, ఉత్తమ్‌ల మధ్య విబేధాలు తలెత్తుతున్నాయి. తనపై కావాలనే కోవర్టు ముద్ర వేస్తు?న్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారు. రేవంత్ వర్గానికి చెందిన ఓ వ్యక్తి మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. ఉత్తమ్ పార్టీ వీడుతున్నారంటూ ప్రచారం కూడా జరిగింది. అయితే ఈ అంశంపై ఆవేదన వ్యక్తం చేస్తూ ఉత్తమ్ వీడియో కూడా రిలీజ్ చేశారు. ఇదిలా ఉండగా మహిళలకు ఎన్ని సీట్లు ఇస్తారంటూ రేణుకాచౌదరి అడిగారు. బీసీల లెక్క తేల్చాలంటు వీహెచ్ పట్టుబట్టినట్లు సమాచారం. ఇక ఏ ప్రాతిపదికన సర్వేలు చేస్తున్నారో బలరాం నాయక్ అడిగినట్లు సమాచారం.

## అమరావతి భూములపై
# సీఐడీ కేసు

(మొదటిపేజీ తరువాయి)

నారాయణ కొనుగోలు చేయించారని సీఐడీ పేర్కొంది. వీటికి రక్షణ కల్పించేందుకు కేబినెట్ ఆమోదం లేకుండా జీవో 41 తీసుకువచ్చారని కోర్టులో వాదనలు వినిపించింది. ఎస్సీల నుంచి భూములు బినామీలు కొని వారే హక్కుదారుగా చూపించాలనే కుట్రతో జీవో 41 తీసుకొచ్చారని సీఐడీ తెలిపింది. అసైన్డ్ భూముల విషయంలో బాధితులు ఎస్సీలు అని, వారి స్టేట్‌మెంట్‌ను సీల్డ్ కవర్‌లో కోర్టుకు అందజేసింది. ఈ కేసులో బినామీల ద్వారా కొనుగోలు చేసిన అసైన్డ్ భూముల విలువ అప్పట్లో 18 కోట్లు ఉంటే ఇప్పుడు అది 600 కోట్ల రూపాయలుగా ఉందని సీఐడీ.. గతంలోనే కోర్టు దృష్టికి తీసుకెళ్లిన విషయం విదితమే.మరోవైపు.. చంద్రబాబు అండగా ఉన్నారనే మంత్రిగా నారాయణ ఈ బినామీ లావాదేవీలు నిర్వహించారని కూడా గతంతో కోర్టుకు విన్నవించింది సీఐడీ.. ఆరోపించింది. సీఐడీ సీజ్ చేసిన ఫోన్స్‌లో మంత్రి నారాయణ, ఆయన కుమార్తె సింధూర మాట్లాడుకున్న కాల్ రికార్డ్ గుర్తించినట్టు సీఐడీ చెప్పింది. నారాయణ, ఆయన కుమార్తె సంభాషణ కాల్ రికార్డ్‌ను పెన్ డ్రైవ్‌లో వేసి న్యాయమూర్తికి అందజేసింది. అసైన్డ్ భూముల విషయంలో అప్పటి గుంటూరు కలెక్టర్ కాంతి లాల్ దిండే, జేసీ చెరుకూరి శ్రీధర్ ఇబ్బందులు వస్తాయని చెప్పినా మంత్రి నారాయణ పట్టించుకోలేదని కోర్టుకు సీఐడీ తెలిపింది. ఎఫ్ఐఆర్‌ల మీద స్టే ఉంటే ఏ విధంగా విచారణ చేశారని పిటిషనర్ ప్రశ్నించగా.. అసైన్డ్ భూములకు సంబంధించి దాఖలైన వేరే కేసుల్లో సీఐడీ విచారణ చేయగా ఈ అంశాలు వెలుగులోకి వచ్చాయని సీఐడీ చెప్పింది. అయితే, తుది విచారణలో భాగంగా ఇరు వర్గాల వాదనలు విన్న ఏపీ హైకోర్టు.. ఈ రోజు తీర్పు రిజర్వ్ చేస్తూ ఆదేశాలు జారీ చేయడం ఆసక్తికరంగా మారింది.

# నిరాశలో గులాబీ ఆశావహులు

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి హరీష్ రావుపైనే సొంత పార్టీ ఎమ్మెల్యే అవినీతి ఆరోపణలు చేయడం అధికార పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే మైనంపల్లి వ్యాఖ్యలను మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత, ఇతర బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. ఈ నేపథ్యంలో మైనంపల్లిపై బీఆర్ఎస్ అధిష్టానం సస్పెన్షన్ వేటు వేస్తుందని జోరుగా ప్రచారం జరిగింది. కానీ ఇప్పటి వరకు మైనంపల్లిపై ఎలాంటి యాక్షన్ తీసుకోకపోవడం బీఆర్ఎస్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.మంత్రి హరీష్ రావుపై ఎమ్మెల్యే మైనంపల్లి సంచలన వ్యాఖ్యలు చేసి దాదాపు వారం గడిచిన బీఆర్ఎస్ అతడిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మైనంపల్లి పార్టీ మారితే జరిగే డ్యామేజ్ అంచనా వేసేందుకు బీఆర్ఎస్ అధిష్టానం సైలెంట్‌గా ఉందని పొలిటికల్ సర్కిల్స్ చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో మైనంపల్లిని బుజ్జగించేందుకు సైతం ఓ బీఆర్ఎస్ కీలక నేత రంగంలోకి దిగినప్పటికీ.. మైనంపల్లి పట్టువీడనట్లు టాక్.దీంతో మైనంపల్లిపై సస్పెన్షన్ వేటుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే, ఇప్పటికే మల్కాజిగిరి సెగ్మెంట్‌కు మైనంపల్లికి బీఆర్ఎస్ టికెట్ కన్ఫార్మ్ చేసిన విషయం తెలిసిందే. ఒకవేళ మైనంపల్లిపై వేటు వేస్తే ఆయన దీటుగా మరో అభ్యర్థిని మల్కాజిగిరిలో నిలబెట్టేందుకు సైతం బీఆర్ఎస్ కసరత్తు మొదలుపెట్టినట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తుంది.ఎమ్మెల్యే మైనంపల్లిపై వేటు వేస్తే మల్కాజిగిరిలో మరో బలమైన అభ్యర్థిని రంగంలోకి దింపేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తున్నట్లు టాక్. బీఆర్ఎస్‌పై తిరుగుబాటు చేసి వెళ్లిన మైనంపల్లిని ఓడించేందుకు బలమైన అభ్యర్థి కోసం గాలిస్తున్న బీఆర్ఎస్ హైకమాండ్.. మంత్రి కేటీఆర్ అనుచరుడిగా పేరున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మైనంపల్లిపై పోటీకి నిలబెట్టాలని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఓ పక్కా ఈ ప్రచారం బలంగా జరుగుతుండగానే.. ఎమ్మె?ల్సీ శంభీపూర్ రాజు సోమవారం మంత్రి హరీష్ రావుతో భేటీ కావడం ఈ వార్తలకు మరింత ప్రాధాన్యత సంతరించుకుందిటికెట్ అంశంపై చర్చించేందుకే హరీష్ రావుతో శంభీపూర్ భేటీ అయినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఒకవేళ మైనంపల్లిపై వేటు పడితే.. మల్కాజిగిరి నుండి శంభీపూర్ రాజు బరిలోకి దిగే చాన్స్ ఎక్కువగా ఉన్నట్లు పొలిటికల్ కారిడార్‌లో చర్చ జరుగుతోంది. ఇక, మల్కాజిగిరికి కొత్త అభ్యర్థి ప్రకటనతో పాటు మిగిలిన మరో నాలుగు సీట్లను సైతం బీఆర్ఎస్ ఖరారు చేయనున్నట్లు సమాచారం. జనగాం సీటు ఎమ్మెల్సీ పల్లా, నర్సాపూర్ సునీత లక్ష్మారెడ్డి, నాంపల్లి ఆనంద్ గౌడ్, గోషామహాల్ నందకిషోర్ వ్యాస్ పేర్లు ఖరారు చేశారని.. మరో రెండు మూడు రోజుల్లో ఈ పేర్లు అధికారికంగా ప్రకటించనున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది.

**కేసీఆర్ ప్రకటనతో మళ్లీ ఆశలు**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో ఒకేసారి 115 మందికి టికెట్లు ప్రకటించి అందర్నీ ఆశ్చర్యంలో ముంచారు గులాబీ బాస్. అయితే కేసీఆర్ చల్లనిచూపుతో సీట్లు దక్కించుకున్న అభ్యర్థులకు ఆ ఆనందం నిలిచే అవకాశం కనిపించడం లేదు. సీట్లు ప్రకటించిన రోజు.. వారి పెదవులపై కనిపించిన చిరునవ్వు స్థానంలో.. ఇప్పుడు వారి ముఖాలు ఆందోళనతో కనిపిస్తున్నాయి. కారణం.. ఈ జాబితాలో కొన్ని మార్పుచేర్పులుంటాయని చివరలో కేసీఆర్ చెప్పడమే. బీఆర్ఎస్ ఫస్ట్ లిస్ట్ ప్రకటించిన కేసీఆర్ వాళ్లందరికీ చివరి నిమిషంలో ట్విస్ట్ ఇవ్వడంతో వాళ్లకు బీ ఫారం ఇస్తారా? లేదా? అన్న అనుమానాలకు తెరలేచింది. దీంతో సీట్లు దక్కించుకున్న వారిలో టెన్షన్ మొదలయింది. వాటిలో కొన్ని మార్పు చేర్పులుంటాయని కేసీఆర్ చెప్పకుంటే.. సీట్లు ఖాయమైన అభ్యర్థులకు ఎలాంటి ఆందోళన ఉండేది కాదు. మరోవైపు సీటు దక్కించుకోలేకపోయిన తాడికొండ రాజయ్య.. బేతి సుభాష్‌లు సీటుపై ఇంకా ఆశలు పెట్టుకోవడం చూస్తుంటే.. మార్పులు అనివార్యమన్న సంకేతాలు నిజమయ్యేలా కనిపిస్తున్నాయి. అభ్యర్థుల లిస్ట్ ప్రకటించినప్పటికీ సీటుపై ఆశలు కోల్పోవడం లేదు కొంతమంది. దీంతో మార్పులు అనివార్యమన్న వాదనలు సైతం వినిపిస్తున్నాయి.ఈ క్రమంలో టిక్కెట్ ఖాయమైన గులాబీ నేతలు ప్రజా ఆశీర్వాద యాత్రలతో ప్రజల్లోకి వెళ్తుంటే.. టిక్కెట్ దక్కని ఎమ్మెల్యేలు మాత్రం అధిష్టానం వైపు ఆశగా చూస్తున్నారు. కొందరైతే తమకే అవకాశం ఇవ్వాలని బలప్రదర్శనకు దిగుతున్నారు. మరి గులాబీ బాస్ మనసు మారుతుందా.. లేదా అన్నది ఉత్కంఠ నెలకొంది. ఒకేసారి 115 స్థానాలకు అభ్యర్థులకు ప్రకటించిన గులాబీ బాస్ కేసీఆర్.. నాలుగు స్థానాలు మాత్రం పెండింగ్‌లో పెట్టారు. తమకే టిక్కెట్ కేటాయించాలని ఎమ్మెల్యేలు అధిష్టానాన్ని కోరుతున్నారు. మరికొందరు మాత్రం జాబితాలో మార్పులు ఉంటాయని కార్యకర్తలకు చెప్తున్నారు. ఎమ్మెల్యే రాజయ్యకు టిక్కెట్ రాకపోవడం మాదిగల అస్థిత్వానికే ప్రమాదమంటున్నారు ఆ వర్గానికి చెందిన నాయకులు. స్టేషన్ ఘన్‌పూర్‌లో ఉన్న జనాభాలో 95 శాతం మాదిగలే ఉన్నారని.. రాజయ్యకు టిక్కెట్ ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. టిక్కెట్ రాకపోతే ఏం జరుగుతుందో కాలమే నిర్ణయిస్తుందన్నారు ఎమ్మెల్యే రాజయ్య.

**నర్సాపూర్ టిక్కెట్‌పై సస్పెన్స్..**

నర్సాపూర్ బీఆర్ఎస్ టికెట్ ఎవరికి అనే విషయంలో ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. సునీతా లక్ష్మారెడ్డికి అవసరం అయితే ఎమ్మెల్సీతో పాటు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చినా తనకు అభ్యంతరం లేదంటున్నారు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి. కార్యకర్తల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి. తనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకున్నా.. టికెట్ ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. ఉద్యమకారులు ఎమ్మెల్యేగా ఉండొద్దా అని ప్రశ్నించారు. వారం పది రోజుల్లో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. అయితే, జాబితాలో గులాబీ బాస్ ఎలాంటి మార్పులు చేయకపోతే.. టిక్కెట్ రాని నేతల వ్యూహం ఎలా ఉంటుందోనన్న చర్చ కొనసాగుతోంది.

## విక్రమ్ ల్యాండర్ ఫొటోని
# షేర్ చేసిన ప్రజ్ఞాన్ రోవర్

(మొదటిపేజీ తరువాయి)

క్లిక్ చేసింది. చంద్రుడిపై ల్యాండ్ అయిన తరవాత ప్రజ్ఞాన్ రోవర్ తీసిన తొలి ఫొటో ఇదే. ఇప్పటి వరకూ అక్కడి నుంచి వచ్చిన ఫొటోలు, వీడియోలు అన్నీ ల్యాండర్ విక్రమ్ తీసినవే. ఇదే విషయాన్ని ఇస్రో అధికారికంగా వెల్లడించింది. ట్విటర్‌లో విక్రమ్ ల్యాండర్ ఫొటోని షేర్ చేసింది. "ఎఎజీణవ నీట బిష్ట్రవ ఓతిబబతినీని" అంటూ పోస్ట్ చేసింది. రోవర్‌పై ఉన్న ఔజీలఅజీఎబ (నావిగేషన్ కెమెరా)ని బెంగళూరుకి చెందిన ఇశ్రీవఇబితీనీ-ూజూబితిఇబ ూఎబబివఎబ కంపెనీ తయారు చేసింది. ఇప్పటికే చంద్రుడిపై ఉన్న వాతావరణ పరిస్థితులకు సంబంధించి కీలక వివరాలు అందిస్తోంది చంద్రయాన్ 3. ప్రపంచ దేశాల్లో ఎవరి వద్దా లేని అత్యంత అరుదైన ఫొటోలు తమ వద్ద ఉన్నాయని ఇటీవలే ఇస్రో చీఫ్ ఎస్ సోమనాథ్ వెల్లడించారు.

**ఆదిత్య రిహార్సల్స్ ప్రారంభం**

సూర్యుడిపై పరిశోధనే లక్ష్యంగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపడుతున్న తొలి మిషన్ ఆదిత్య ఎల్ - 1 ప్రయోగానికి అంతా సిద్ధం అవుతోంది. ప్రయోగానికి ఇంకో మూడు రోజుల సమయం మాత్రమే ఉండడంతో అందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. లాంచ్ రిహార్సల్స్‌తో పాటు రాకెట్‌లో ఇంటర్నల్ చెక్స్ అన్ని పూర్తి అయినట్లుగా ఇస్రో ప్రకటించింది. దీనికి సంబంధించి ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది.సెప్టెంబరు 2న ఉదయం 11.50 గంటలకు ఆదిత్య ఎల్ - 1 ఉపగ్రహాన్ని పీఎస్ఎల్వీ సీ 57 రాకెట్ నింగిలోకి మోసుకొని వెళ్లనుంది. ఈ ఆదిత్య ఎల్ - 1 శాటిలైట్ ను భూమికి సూర్యుడికి మధ్య ఉన్న లాంగ్రేజ్ 1 పాయింట్ (ఎల్ - 1) వద్ద ఉంచి అక్కడి నుంచి సూర్యుడిపై పరిశోధన చేయనున్నారు. ఎల్ - 1 పాయింట్ వద్ద ఆదిత్య శాటిలైట్ ను మోహరించడం ద్వారా నిరంతరాయంగా శాటిలైట్ సూర్యుడిపై పరిశోధన చేయనుంది. చంద్ర, సూర్య గ్రహణాల సమయంలో కూడా నిరంతరంగా సూర్యుడిపై పరిశోధనలు చేయడానికి వీలుపడుతుంది. భూమి నుంచి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో లాంగ్రేజ్ పాయింట్ - 1 ఉంటుంది.

## రాఖీ పండగ ముందర విషాదం
# అన్న మృతదేహానికి రాఖీ కట్టిన చెల్లెలు

పెద్దపల్లి- ప్రభాత సూర్యుడు

పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ధూళికట్టకి చెందిన చౌదరి కనకయ్యకు రాఖీ కట్టేందుకు చెల్లెలు ఇంటికి వచ్చింది. అప్పటిదాకా చెల్లెతో సంతోషంగా గడిపిన కనకయ్య.. ఒక్కసారిగా గుండెపోటుతో చనిపోయా డు.దీంతో ఆయన మృతదేహానికే సోదరి గౌర మ్మ రాఖీ కట్టి తన ప్రేమను చాటింది.ఇద్దరి మధ్య ఉన్న అను రాగాన్ని చూసినవా రంతా కన్నీటి పర్యంతమయ్యారు.



# గజ్వేలు నుంచి కేసీఆర్ ఓటమి

(మొదటిపేజీ తరువాయి)

అన్నటు.. మీరు సీఎం కావాలంటే ఓట్లు వేసి పంపించింది గజ్వేల్ వారు. కానీ వారి భూములు అన్నీ లాక్కున్నారు. పేదవాళ్లకు ఇచ్చిన అసైన్డ్ భూములు గుంజుకొని పెద్దలకు కట్టబెట్టారని విమర్శించారు. కెసిఆర్ దళిత పేదలకు మూడు ఎకరాలు ఇస్తా అని ఒక్క ఎకరం కూడా ఇవ్వలేదు కానీ.. ఎప్పుడో మాకు ఇచ్చిన కోట్ల రూపాయల భూములను లాక్కున్నారు అని ప్రజలు ఏడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్ లో కెసిఆర్ ను ఎట్టిపరిస్థితుల్లో గెలిపించవద్దు అని వారు నిర్ణయించుకున్నారని చెబుతున్నారు. అక్కడో ఇక్కడో ఎందుకు గజ్వేల్ లో పోటీ చేస్తా అని ఛాలెంజ్ చేశానన్నారు. ఏ సర్వే సంస్థ వెళ్ళినా ఈ సారి కెసిఆర్ కి ఓటు వేయం అని చెప్తున్నారన్నారు. ఎమ్మెల్యేల మీద వ్యతిరేకత కాదు అసలు వ్యతిరేకత ఉంది కేసీఆర్ మీదేనన్నారు. అన్నీ సీట్లు ఒకేసారి ప్రకటించడం కెసిఆర్ బలం కాదు బలహీనత అని.. మా ఎమ్మెల్యేలు లంచాలు తీసుకున్నారు అని స్వయంగా కెసిఆర్ చెప్పారన ?గుర్తు చేశారు. 40 శాతం టికెట్ల మారతాయి అని ఆయనే చెప్పారు. కానీ ఒక వేళ టికెట్ మారిస్తే వేరే పార్టీకి పోతారు అనే భయంతో ఇచ్చారన్నారు. కట్టు తప్పింది, పట్టు తప్పింది అనే భయంతో ప్రకటించారు.చాలా మంది ప్రజల చేత తిరస్కరించిన వారికి టికెట్స్ ఇచ్చారు. వారు గెలిచేది లేదని స్పష్టం చేశారు. " ఉపాసం ఉండి అటుకులు బుక్కి పార్టీనీ నడిపిన" అని చెప్పిన కెసిఆర్ కి అతి తక్కువ కాలంలో ఇన్ని వేల కోట్లు ఎలా సంపాదించారని ఈటల ప్రశ్నించారు. అక్రమంగా సంపాదించిన డబ్బు, మద్యంతో గెలవాలని చూస్తున్నారని.. దశాబ్ది ఉత్సవాల కోసం 200 కోట్లు ఖర్చుపెట్టారన్నారు. అవన్నీ ప్రజల పైసలు. ఎవడబ్బ సొమ్మని వాటితో దావత్ ఇచ్చారని ప్రశఅనించారు. కెసిఆర్ ఆ నిమిషానికి గట్టెక్కడనికి ఇచ్చే హామీలే తప్ప అవి అమలవుతాయనే సోయి లేదు. డబుల్ బెడ్ రూం ఇయ్యలే, 57 సంవత్సరాల పెన్షన్ ఇయ్యల్, నిరుద్యోగ భృతి ఇయ్యలే, రుణమాఫీ డబ్బులు వడ్డీకి సరిపోవట్లే, హామీలు బోలెడు అమలు శూన్యమని ఎద్దేవా చేశారు. జీతాలు సరిగ్గా ఇవ్వలేక పోతున్న మీరు ఎలా హామీలు తీర్చగలుగుతారని ప్రశఅనించారు. సర్పంచ్ లు, కాంట్రాక్టర్స్ బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నాని గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ అదోగతిపాలయింది. కెసిఆర్ మాటలకు మోసపోతే గోసపడతమని ప్రజలకు సూచించారు. కాంగ్రెస్ లో ఎమ్మెల్యేలు ఉంటే కుక్కల లెక్క మొరుగుతారు అని తీసుకువచ్చి మన దాంట్లో పడేసినం, పిల్లుల్ల చేసినం అన్నారు. ఆ ఎమ్మెల్యే లు ఎలా కనపడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్ని అంటన్నారని.. ఇంత అవమానమా ? లఅని ప్రశ్నించారు. ఇంకో ఎమ్మెల్యే అంటారు.. కాంగ్రెస్ వారిని ఏమీ అనకండి ఃఖీూ పార్టీనే కొంత మందినీ కాంగ్రెస్ లోకి పంపించాం, మనమే డబ్బులు ఇస్తాం, మనమే గెలిపిస్తాం.. మళ్లీ అవసరం అయినప్పుడు వారిని తీసుకుంటాం అని చెప్తుంటే వారిని ఏమనాల్నారు. తెలంగాణ ప్రజలారా ఇది చిన్న విషయం కాదు విజ్ఞతతో ఆలోచన చేయాలని సూచించారు. ఃఖీూ కు ఓటు వేస్తే ఒక కుటుంబం బాగుపడుతుంది. మన కుటుంబాలు బాగుపడాలి అంటే బీజేపీకి ఓటు వేయాలని సూచించారు.

# ఆలయాల్లో ఆగని చోరీలు

**అదిలాబాద్- ప్రభాత సూర్యుడు :** అగంతకులు ఆలయాలను టర్గెట్ చేస్తున్నారు. రెక్కీ నిర్వహించి మరీ దోచుకుంటున్నారు. భద్రత ఉన్నా.. కన్నుకప్పి మరీ దోచుకుంటున్నారు. దేవుడు అన్న భయం, భక్తి లేకుండా అరాచకం సృష్టిస్తున్నారు. తెలంగాణ అన్నవరంగా పిలుచుకునే గూడెం సత్యనారాయణ స్వామి ఆలయంను దోచుకున్నారు. మంచిర్యాల జిల్లా లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గూడెం సత్యనారాయణ స్వామి ఆలయంలో చోరీకి పాల్పడింది దొంగల ముఠా. ఆలయంలో ప్రదాన కెమెరాలను ద్వంసం చేసి.. మరికొన్ని కెమెరాల దిశను మార్చి చోరీకి పాల్పడింది ముఠా.ఇద్దరు వ్యక్తులు ఆలయంలోకి చొరబడి సత్యనారాయణ స్వామి ప్రదాన ఆలయం గేట్ల తాళాలు పగలగొట్టి లోపలకి చొరబడింది ముఠా. ఆలయాలోని మూడు ప్రదాన హుండిలను పగలగొట్టి నగదు ఎత్తుకెళ్లే ప్రయత్నం చేయగా రెండు హుండీల తాళాలు పగలక పోవడంతో మరో హుండీని పగల గొట్టి అందులోని నగదు ఎత్తుకెళ్లారు దుండగులు. గూడెం ఆలయంలో చోరీకి పాల్పడ్డ కొద్ది సేపటికే సరిహద్దున ఉన్న జగిత్యాల జగిత్యాల జిల్లాలోని దర్మపురి , రాయపట్నం, తిమ్మాపూర్ లోని మరో మూడు ఆలయాల్లో చోరీకి పాల్పడ్డట్టుగా గుర్తించిన లక్షెట్టిపేట పోలీసులు.. దొంగల ముఠా ను పట్టుకునేందుకు మూడు టీంలను రంగంలోకి దింపింది. గూడెం సత్యనారాయణ ఆలయంతో పాటు హనుమాన్ పంచముఖి ఆలయంలోను చోరీకి యత్నించినట్టు గుర్తించిన పోలీసులు.. స్వామి వారి విలువన ఆభరణాలు భద్రంగా ఉన్నట్టు గుర్తించారు. గూడెం ఆలయ ఈవో చెప్పిన వివరాల ప్రకారం సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో భక్తులు సమర్పించిన అమ్మవారి బంగారు మంగళ సూత్రం , హుండిలోని 8 వేల నగదు చోరీకి గురైనట్టు ప్రాథమికంగా గుర్తించినట్టు తెలిపారు.

# ప్రజలకు మేలు చేసే మార్పు బీజేపీతోనే సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

తెలుపుతూ స్వాగతం పలుకుతున్నాను. కేంద్ర ప్రభుత్వం దేశంలో అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటూ సమర్ధ పాలన అందిస్తున్నది. మోడీ నాయకత్వంలో పనిచేయాలని వీరిద్దరు చేరడం శుభపరిణామం. కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ మీద 200 రూపాయలు తగ్గిస్తే, అధికారంలో ఉన్న కల్వకుంట్ల కుటుంబం, బీఆర్ఎస్ నాయకులు అర్థం పర్థం లేకుండా మాట్లాడుతున్నారు. గతంలో కేంద్రం పెట్రోల్, డీజిల్ పై విధిస్తున్న పన్నులను తగ్గించుకొని ధరలు తగ్గించింది. రాష్ట్రాలను కూడా తగ్గించాలని మోడీ పిలుపునిస్తే.. చాలా రాష్ట్రాలు రాష్ట్రాల పన్నును తగ్గించాయి. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా తగ్గించలేదు. ధర తగ్గించకుండా.. గురివింద గింజ చందాన.. ఇప్పుడు కేంద్రం గ్యాస్ ధరలు తగ్గిస్తే విమర్శలు చేస్తున్నారు. దేశంలో అత్యధిక పెట్రోల్ ధర ఉన్న తెలంగాణలోనే. ఉత్తరప్రదేశ్ లో డీజిల్ పై 17 శాతం ఉంటే.. తెలంగాణలో 27 శాతం ఉంది. యూపీలో పెట్రోల్ పై 26 శాతం ఉంటే.. తెలంగాణలో 35 శాతం ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెట్రోల్ పై వ్యాట్ పెంచింది. ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్లుగా.. తెలంగాణ ప్రభుత్వం పెట్రోల్ పై వ్యాట్ తగ్గించకుండా కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదమని అన్నారు.

కరెంటు చార్జీలు, ఆర్టీసీ, భూముల రిజిస్ట్రేషన్, ఇంటిపన్ను ఇలా.. అన్ని రకాల చార్జీలను పెంచి తెలంగాణ ప్రజల కష్టాలను రాష్ట్ర ప్రభుత్వం గాలికొదిలేసింది. ఈ రోజు తెలంగాణలో భూములు అమ్మనిదే, మద్యం అమ్మనిదే.. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. రోజువారి ఖర్చుల కోసం కూడా.. భూముల వేలం ద్వారా వేలకోట్లు సమకూర్చుకుంటున్న పరిస్థితి ఉంది. దేశంలో ఎక్కడాలేని విధంగా ఆరు నెలల ముందే మద్యం షాపులను వేసి, ఎన్నికల కోసం డబ్బులను కూడగట్టే పరిస్థితి. ప్రజల ఆరోగ్యం, యువకుల బతుకులు ఏమైనా ప్రభుత్వానికి పట్టదు. అనేక మంది మహిళలు భర్తలు కోల్పోయినా ప్రభుత్వానికి పట్టదు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజల రక్తం తాగుతున్నది. రాష్ట్రంలో వేలాది బెల్ట్ షాపులు పెట్టి, అర్ధరాత్రి కూడా కేసీఆర్ ప్రభుత్వం బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మి ప్రజలను దోపిడీ చేస్తున్నది. ఒక చేతిలో ఆసరా పెన్షన్ పెట్టి, మరో చేతిలో మద్యం బాటిల్ పెట్టిన ఇచ్చిన డబ్బులను తీసేసుకుంటోంది. భవిష్యత్ అవసరాల కోసం గత ప్రభుత్వాలు భూములను కాపాడేవి.. కానీ ఈ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా అమ్ముతున్నది. పేద ప్రజల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి స్థలం ఉండదు. వాళ్ల గుడిసెలు కూలగొట్టి.. మళ్లీ ఇండ్లు కిట్టివ్వరు. సిటీలో 40 బస్తీల్లో పేదలకు కనీసం ఇండ్లు లేవు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక ఒప్పందం కుదుర్చుకొని పార్టీల ఆఫీసులకు భూములు తీసుకున్నాయి. కేంద్రం ఇచ్చే అభివృద్ధి కార్యక్రమాలకు భూములు ఇవ్వమంటే.. ఇవ్వని కేసీఆర్ ప్రభుత్వం.. పార్టీలకు విలువైన స్థలం కేటాయించిందని విమర్శించారు. రాష్ట్రంలో మార్పు రావాలి. అలాంటి మార్పు కోసమే వికాస్, దీప లాంటి వారు బీజేపీలో చేరాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనను మనం చూశాం. ప్రజలకు మేలు చేసే మార్పు రావాలి.. అది బీజేపీ ద్వారానే సాధ్యమవుతుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు కుటుంబ పార్టీలే.. వీటి రెండింటికి మధ్యవర్తి పార్టీ ఎంఐఎం పార్టీ. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల కోసం పనిచేసే పార్టీ బీజేపీ మాత్రమే. రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలిక అవసరాల కోసం ఓఆర్ఆర్ రింగ్ రోడ్డును తాకట్టు పెట్టడం దారుణం. ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దివాళా తీస్తున్న పరిస్థితి. తెలంగాణ ప్రజల భవిష్యత్తు అంధకారంలోకి నెడుతున్నది. తెలంగాణను రక్షించుకోవాల్సిన అవసరం ఉన్నది. మద్యంను పారిస్తున్న బీఆర్ఎస్ ను ఓడించాల్సిన అవసరం ఉన్నది. ఇందుకోసం తెలంగాణలోని విద్యావంతులు, మేధావులు బీజేపీలోకి రావాలని ఆహ్వానిస్తున్నానని అన్నారు.

# కాంగ్రెస్ లోకి సీతాదయాకరరెడ్డి

## బీజేపీలోకి చెన్నమనేని వికాస్



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : తెలంగాణలో ఎన్నికల వేడి పెరుగుతోంది. రాజకీయ నాయకులు తమకు ప్రాధాన్యం లభించే పార్టీల్లోకి మారిపోతున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కీలకమైన నేత సీతా దయాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఇటీవలి వరకూ వారు టీడీపీలో ఉన్నారు. టీడీపీకి రాజీనామా చేసిన తర్వాత దయాకర్ రెడ్డి అనారోగ్యానికి గురయ్యారు. ఇటీవల చనిపోయారు. మక్తల్ , దేవరకద్ర నియోజకవర్గాల నుంచి దయాకర్ రెడ్డి, ఆయన భార్య సీతా దయాకర్ రెడ్డి ఒకే సారి ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించారు. తెలంగాణ ఉద్యమం సమయంలోనూ టీడీపీలోనే ఉన్నారు. రాష్ట్ర అవిర్భావం తర్వాత కూడా కొనసాగినప్పటికీ ఇటీవల రాజకీయ భవిష్యత్ కోసం పార్టీ మారాలనుకున్నారు. అనుచరులతో చర్చించి కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకున్నారు. ఈ లోపు దయాకర్ రెడ్డి మరణించారు. ఇప్పుడు సీతా దయాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరాలని అనుకుంటున్నారు. ఇందు కోసమే రేవంత్ రెడ్డిని కలిశారు. కొత్తకోట కుటుంబానికి మక్తల్, దేవరకద్రల్లో పెద్ద ఎత్తున అనుచరగణం ఉంది. అయితే ఆయా నియోజకవర్గాల్లో ఇప్పటికీ కాంగ్రెస్ కు బలమైన నాయకులు ఉన్నారు. పార్టీలో చేరినా .. సీతాదయాకర్ రెడ్డికి టిక్కెట్ లభించడం కష్టమేనన్న వాదన వినిపిస్తోంది. అయితే ముందుగా పార్టీలో చేరాలని రేవంత్ రెడ్డి ఆహ్వానించే అవకాశం ఉందంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో మరికొంత మంది కీలక నేతలు చేరే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ పార్టీలో అసంతృప్తులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నారని అంటున్నారు. మరో వైపు బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ కేంద్రమంత్రి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు తనయుడు వికాస్ రావు రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. ఆయన బీజేపీలో చేరారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. వికాస్ రావును వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గం నుంచి బరిలోకి దింపాలని విద్యాసాగర్‌రావు యోచిస్తున్నట్లు సమాచారం. వేములవాడ ప్రస్తుత ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు సమీప బంధువు. అయితే ఈ సారి బీఆర్ఎస్ టిక్కెట్ రమేష్ బాబుకు ప్రకటించలేదు. ఆయనకు సలహాదారు పదవిని కేసీఆర్ ఇచ్చారు. తెలంగాణలో సీనియర్ నాయకుల వారసులు రాజకీయాల్లోకి అరంగేట్రం చేస్తున్నారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తనయుడు బీఆర్ఎస్ తరఫున అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగుతున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి తనయులిద్దరూ వచ్చే ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యారు. ముందు ముందు మరికొంత మంది నేతలు ఇతర పార్టీల్లో చేరే అవకాశం ఉంది.

# అక్క అనుమానస్పద మృతి

## చెల్లెలు మిస్సింగ్

జగిత్యాల-ప్రభాత సూర్యుడు: కోరుట్ల పట్టణం బీమునిదుబ్బలో అక్క అనుమానస్పద స్థితిలో మృతి చెందగా చెల్లి ఓయువకుడితో పరారీలో ఉండటంతో అనుమానాలు రేకెత్తుతున్నాయి. పోలీసుల కథనం ప్రకారం బీమునిదుబ్బలో బంక శ్రీనివాస్ రెడ్డి, మాధవి దంపతులు నివాసముంటున్నారు. వీరికి దీప్తి (24), చందన, సాయి ముగ్గురు పిల్లలు, దీప్తి ఓ సాఫ్ట్ వేర్ కంపెనీలో సుమారు ఏడాదిన్నర క్రితం చేరింది. ఇంటి వద్దనే ఉంటూ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తుంది. చందన ఇటీవల బీటెక్ పూర్తి చేయడంతో ఇంటివద్దనే ఉంటుంది. సాయి బెంగళూర్లో డిగ్రీ చదువుతున్నాడు. శ్రీనివాస్ రెడ్డి దగ్గరి బంధువుల గృహప్రవేశం హైదరాబాద్ లో ఉండటంతో ఆదివారం భార్య మాధవితో కలిసి వెళ్లగా, ఇంట్లో దీప్తి, చందన ఇద్దరే ఉన్నారు. సోమవారం రాత్రి 10 గంటలకు తల్లిదండ్రులు ఇద్దరు కూతుర్లతో చరవాణీలో మాట్లాడారు. మంగళవారం మధ్యాహ్నం కూతుర్లకు ఫోన్ చేయగా పెద్దకూతురు దీప్తి ఫోన్ తీయకపోగా, చిన్నకూతురు చందన ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. వెంటనే ఇంటి ముందు నివాసమున్న వారికి ఫోన్ చేసి తమ కూతుర్లు ఫోన్ తీయడం లేదని చెప్పారు. ఇంటి ముందున్న వారు వెళ్లి తలుపులు తీసి చూడగా సోఫాలో దీప్తి మృతి చెంది ఉన్నట్లు వారికి కనిపించింది. చందన ఇంట్లో కనిపించకపోవడంతో విషయం తల్లిదండ్రులకు చరవాణీ ద్వారా సమాచారం అందించారు స్థానికులు. విషయం పోలీసులకు తెలియడంతో పోలీస్ లు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. చెల్లెలు చందన ఆచూకికోసం కోసం పోలీసులు కోరుట్ల బస్టాండ్ లోని సీసీ కెమరాలను పరిశీలించగా చందన, ఓయువకుడు ఉదయం 5.12 నిమిషాల నుంచి 5.16 నిమిషాల వరకు నిజామాబాద్ బస్సులు ఆగేచోట కూర్చోని ఉన్నట్లు రికార్డు అయింది. హైదరాబాద్ నుంచి తల్లిదండ్రులు సాయంత్రం ఇంటికి చేరుకుని కూతురు మృతదేహంపైపడి బోరున విలపించారు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మద్యం మత్తులో వివేకానంద విగ్రహం ధ్వంసం

శ్రీకాకుళం- ప్రభాత సూర్యుడు

ఒక యువకుడు మద్యం మత్తులో స్వామి వివేకానంద విగ్రహాన్ని బూతులు తిడుతూ ధ్వంసం చేసాడు. అయితే ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విగ్రహాన్ని ధ్వంసం చేసిన విషయం బయటకు తెలియకుండా గోప్యంగా ఉంచారు. ఘటన వీడియో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ యువకుడు మద్యం మత్తులో స్వామి వివేకానంద విగ్రహాన్ని కర్రతో కొట్టి, ఉమ్మేస్తూ బూతులు తిడుతూ దాడి చేసాడు. శ్రీకాకుళం - పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద విగ్రహాన్ని ధ్వంసం చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. విగ్రహాన్ని ఎవరికీ కనబడకుండా దాచేసిన అంశం. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వీడియో వైరల్ కావడంతో జనసేన నాయకులు దాచేసిన విగ్రహాన్ని వెలికి తీసి అల్లరి మూకల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# జెండా, అజెండా ఖరారు చేయనున్న ఇండియా

(మొదటిపేజీ తరువాయి)

స్థాయికి తీసుకెళ్లినప్పుడే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని భావిస్తున్నారు. అలాగే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోయి అధికార పక్షానికి లాభం కలుగకుండా ఉండేందుకు ఎన్డీఏ కూటమిలో లేని ఏ పార్టీనైనా కలుపుకోవాలని, కూటమిని మరింత బలోపేతం చేయాలని చూస్తున్నారు. ఇప్పటికే 26 పార్టీల సమ్మేళనంగా ఉన్న లో మరో 3-4 పార్టీలు చేరి ఆ సంఖ్యను ముచ్చటగా 30కి చేర్చే అవకాశం లేకపోలేదు. ఏ కూటమిలోనూ లేని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతిని కూటమిలో కలుపుకునేందుకు యత్నాలు సాగుతున్నాయి. కూటమి తొలి సమావేశానికి ఆహ్వానించకపోవడంతో తీవ్ర ఆగ్రహంతో ఉన్న మాయావతి.. ఇది కేవలం చేతులు కలిపే కూటమే తప్ప మనసులు కలిసే కూటమి కాదని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో ఆమె చేరికపై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. మహారాష్ట్రలో షెట్కారీ సంఘటన్‌తో పాటు మరికొన్ని పార్టీలు కూటమిలో చేరేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఎన్డీఏకు దూరమై ఒంటరిగా ఉన్న శిరోమణి అకాలీదళ్ నేత ప్రకాష్ సింగ్ బాదల్‌తో నితీశ్ కుమార్ మంతనాలు సాగిస్తున్నారు. అలాగే హర్యానాకు చెందిన ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఎఐఎల్ఎ) నేత, మాజీ సీఎం ఓంప్రకాశ్ చౌతాలా కూడా కూటమిలో చేరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

సెప్టెంబర్ 25న ఆయన హిస్సార్‌లో తలపెట్టిన భారీ సభకు బీజేపీ వ్యతిరేక పార్టీల నేతలందరినీ ఆయన ఆహ్వానించారు. విపక్ష కూటమి పేరును దేశం పేరు స్ఫురించేలా ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్ (ఇండియా)గా నామకరణం చేసిన తర్వాత అధికార కూటమి నుంచి హేళన, ఎద్దేవా, వ్యంగ్యం, వెటకా రాలు మొదలయ్యాయి. పేరులో ఇండియా ఉంటే సరిపోదని, ఇండియన్ ముజాహిదీన్ వంటి, పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా వంటి ఉగ్రవాద, దేశ విద్రోహ సంస్థల పేర్లలో కూడా ఇండియా ఉందని స్వయానా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీయే ఎగతాళి చేశారు. 'క్విట్ ఇండియా' ఉద్యమం మొదలైన రోజు నాడు బ్రిటీష్ పాలకులను దేశం విడిచి వెళ్లేందుకు ఆ ఉద్యమం మొదలైతే.. నేడు అహంభావపూరిత విపక్ష కూటమి (గమండియా ఘట్‌బంధన్)ను వదిలించు కోవాల్సిన సమయం ఆసన్నమైంది అంటూ ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ఇన్ని రకరాలుగా అపహాస్యానికి గురైన విపక్ష కూటమికి జెండా, ఎజెండాతో పాటు నాయకత్వం లేదని, ప్రధాన మంత్రి అభ్యర్థి ఎవరో చెప్పాలన్న డిమాండ్లు కూడా బీజేపీ నేతల నుంచి వ్యక్తమయ్యాయి.

వాటన్నింటికీ ముంబైలో సమాధానం చెప్పేందుకు నేతలు సిద్ధమవుతున్నారు. కూటమి పేరే కాదు.. కూటమి జెండా కూడా జాతీయ పతాకాన్ని తలపించేలా త్రివర్ణ శోభితంగా ఉంటుందని కూటమి నేతలు చెబుతున్నారు. రాజ్యాంగం, చట్టాల ప్రకారం జాతీయ జెండాను అనుకరించకూడదు. అయితే జాతీయ జెండాను తలపించేలా ఉన్న కాంగ్రెస్ జెండా మాదిరిగానే కూటమి జెండాను కూడా రూపొందించినట్టు తెలిసింది. మధ్యలో అశోక చక్రం స్థానంలో ప్రతిపక్షాల ఐక్యతను సూచించేలా లోగోను ముద్రించే అవకాశం ఉంది. జెండా రూపకల్పన, మధ్యలో లోగో ముద్రణ విషయంలో న్యాయపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నట్టు తెలిసింది. విపక్ష కూటమికి నాయకత్వం లేదని, ప్రధాని అభ్యర్థి ఎవరో ముందే ప్రకటించే పరిస్థితి లేదని ఎదురవుతున్న విమర్శలకు కూడా చెక్ పెట్టేందుకు ఆ కూటమి పెద్దలు సమాలోచనలు చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు ఎలాగైనా రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని, భారత్ జోడో యాత్ర తర్వాత మారిన రాహుల్ గాంధీకి ప్రజల్లోనూ ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందని చెబుతున్నారు. మోడీ ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యలకు జైలుశిక్షకు గురై, అనర్హత వేటుకు గురైన రాహుల్ గాంధీ పట్ల సానుభూతి పెరిగిందని వారు భావిస్తున్నారు. ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీని ప్రతిపాదించే విషయంలో కాంగ్రెస్‌లో ఏకాభిప్రాయం సంగతెలా ఉన్నా.. కూటమి భాగస్వామ్యపక్షాల నుంచి ఏమాత్రం ఆమోదం లభించే అవకాశం లేదు. రాజకీయానుభవం, పాలనానుభవంలో శరద్ పవార్, మమత బెనర్జీ, నితీశ్ కుమార్, అరవింద్ కేజ్రీవాల్ వంటి నేతలు ప్రధాని పదవికి తాము అర్హులమేనని పట్టుబట్టే అవకాశం ఉంది. ఇది అనైక్యతకు దారితీసి పరిస్థితి మళ్లీ మొదటికొచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో మధ్యేమార్గంగా అందరికీ ఆమోదయోగ్యమైన నేత కోసం అన్వేషిస్తున్నారని.. ఆ క్రమంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పేరు తెరపైకి వచ్చిందని చర్చ జరుగుతోంది. పైగా దళిత వర్గానికి చెందిన నేత కావడంతో.. బడుగు, బలహీన వర్గాలను ఆకట్టుకునే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుందని లెక్కలు వేస్తున్నట్టు తెలుస్తోంది.

బీజేపీ నేతలు ప్రధాని మోదీ విషయంలో ప్రయోగించే ఓబీసీ కార్డును కూడా ధీటుగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని భావిస్తున్నట్టు సమాచారం. విపక్ష కూటమి సమావేశాల్లో కనిపించే ఐక్యత తీరా ఎన్నికలు సమీపించాక ఉంటుందా అన్న సందేహం ఇంటా, బయటా ఉంది. ఈ సవాలును ఎదుర్కొనేందుకు కూడా స్పష్టమైన ఎజెండాతో ముందుకెళ్లాలని నేతలు భావిస్తున్నారు. సీట్ల సర్దుబాటు విషయంలో ఏకాభిప్రాయం సాధిస్తే.. ప్రచారపర్వంలో దూసుకెళ్లవచ్చని అంచనా వేస్తున్నారు. వేదికలపై నేతలు కలిసినంత సులభంగా క్షేత్రస్థాయిలో కార్యకర్తలు కలిసి పనిచేయడం సాధ్యం కాదు. అయితే ఉమ్మడి జెండాను విస్తృతంగా ప్రచారంలో ఉపయోగించడం ద్వారా ఒకే జెండా కింద మిత్రపక్షాల పార్టీల కార్యకర్తల మధ్య సామరస్యం ఏర్పడుతుందని అంచనాలు వేస్తున్నారు. కూటమిలోని అన్ని పార్టీలు తమ సొంత జెండాతో పాటు కూటమి జెండాను తాము ప్రయాణించే వాహనాలతో పాటు ప్రచారంలో విస్తృతంగా వినియోగించేలా వ్యూహాలు రూపొందిస్తున్నారు. జెండా, లోగో, ఎజెండా, ప్రధాని అభ్యర్థి వంటి కీలకాంశాలను ముంబైలో జరిగే కూటమి మూడో సమావేశంలోనే ఖరారు చేయనున్నట్టు ప్రచారం జరుగుతోంది.

# సాగుతున్న ఎన్నికల కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

ఏడాది ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా.. ఎవరికీ ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వికాస్?రాజ్ తెలిపారు. అధికార యంత్రాంగాన్ని అన్ని విధాలా సన్నద్ధం చేస్తున్నట్లు చెప్పారాయన. ఇప్పటికే రాష్ట్రస్థాయిలో శిక్షణ పూర్తయిందని.. జిల్లాల్లోనూ సిబ్బందికి ట్రైనింగ్ ఇస్తున్నామని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు కూడా జరుగుతున్నట్టు తెలుస్తోంది. వచ్చే నెలలో ఎన్నికల నోటిఫికేషన్ కూడా వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఓటర్ల జాబితాపై దృష్టిపెట్టిన ఎన్నికల సంఘం... ముసాయిదా ఓటర్ల జాబితా సిద్ధం చేసింది. దొంగఓట్ల తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణలో 10 లక్షల బోగస్ ఓటర్లను తొలగించినట్లు సీఈవో వికాజ్‌రాజ్ తెలిపారు. ఇందులో సగానికిపైగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉన్నట్టు చెప్పారు. ఓటర్ల జాబితాలో సవరణకు గతంలో ఎన్నడూ లేనంతగా ఈసారి 21 లక్షల దరఖాస్తులు వచ్చాయని చెప్పారు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్. మార్పులు, చేర్పుల కోసం 9 లక్షలకుపైగా దరఖాస్తులు వచ్చాయన్నారు.

అభ్యర్థులు నామినేషన్ల దాఖలుకు పది రోజుల ముందువరకు ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు చేస్తామన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించడంతో.. మార్పులు, చేర్పులు, అభ్యంతరాలపై సెప్టెంబరు 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని.. అక్టోబరు 4వ తేదీన తుది ఓటర్ల జాబితాప్రకటిస్తామన్నారు. ఒకే వ్యక్తికి రెండు.. అంతకు మించి ఓట్లు ఉండడం, డూప్లికేట్ ఎంట్రీలు వంటి బోగస్ ఓట్లు తొలగించినట్లు తెలిపారు. అలాగే ఫాం-8 ద్వారా అడ్రస్ మార్చుకున్నప్పుడు పాత అడ్రెస్‌లో ఉన్న పేర్లను తొలగిస్తామన్నారు. అలాగే, ఓటరు నమోదు చేసిన చిరునామాలో నివసించనట్లు తెలిస్తే ఓటు డిలీట్ అవుతుందని చెప్పారు. డూప్లికేట్ ఓట్ల తొలగింపుపై విధివిధానాలు పాటించాలన్నారు సీఈవో వికాస్‌రాజ్. ఓటర్ల దగ్గర నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సీరియస్‌గా తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేలా ప్రయత్నించాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొన్ని నియోజకవర్గాల్లో ఓటింగ్ శాతం బాగా తగ్గిందని.. ఈసారి అలా జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఓటింగ్ పెరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తొలిసారి ఓట్లు నమోదు చేసుకునే వారి సంఖ్య ఈసారి భారీగా నమోదైందని చెప్పారు. ఓటర్ల సంఖ్య పెరగడంతో పోలింగ్ కేంద్రాలు కూడా భారీగా పెరుగుతున్నాయన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 15 వందల మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చూస్తున్నామని చెప్పారు. ఒకే కుటుంబంలోని ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే పరిస్థితి రాకుండా... కసరత్తు చేస్తున్నామన్నారు. ఓటర్లు చెక్ చేసుకొనే అవకాశంతెలంగాణలో మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్, లోక్‌సభ ఎన్నికలకు కూడా కొన్ని నెలల సమయమే ఉంది. దీంతో ఓటర్ల జాబితా తుది మెరుగులు దిద్దుకుంటోంది.

# మా ఓట్లు మాకే.. మా వాటా మాకే

**సిరా చుక్క మౌనం వహిస్తే . మందు చుక్క రాజ్యం ఏలుతుంది అన్నట్లుగా. బీసీ కులాలు మౌనం పాటించడం వల్లే అగ్రకులాల వారు రాజ్యం ఏలుతున్నారన్న విషయం జగమెరిగిన సత్యం. దేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలు దాటినా ఇప్పటికి బి సి కుల గణన కలగానే మిగిలిపోయింది. స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపునిచ్చిన బీసీ కులాలకు రాజ్యాధికారం కలగానే మిగిలిపోయింది. దేశ జనాభాలో 75 శాతం బి సి వారు ఉండగా వారికి సరైన రాజ్యాధికారం లేకపోవడం శోచనీయం.**

మన దేశంలో 1931లో తొలిసారిగా జనాభా లెక్కల సేకరణ ప్రారంభమైంది, ఆ సమయంలో మన దేశానికి అన్ని అధికారాలు లేవు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రతి పదేళ్లకోసారి జనాభా గణన చేపట్టాలని అంగీకరించారు. జనాభా లెక్కల ప్రక్రియ కొనసాగుతుండగా కుల గణన అంశం చర్చకు రాకపోవడం అత్యంత బాధాకరమైన విషయం. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల జనగణన సేకరణ చేపడుతున్నారు తప్ప 70 యేండ్లు గడిచిన నేటికీ బి సి కుల గణన చేపట్టడం లేదు. బీసీ కులాల గణన వివరాలు చేపట్టాలని సుప్రీం కోర్టు, బీసీ కమిషన్ ఎన్నోసార్లు చెప్పినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు జాప్యం చేస్తున్నాయన్నది అంతుచిక్కని ప్రశ్నగా మారింది. బి సి కుల గణన వివరాలు చేపట్టక పోవడానికి బలమైన కారణమేంటో ప్రతి బీసీ ఓటరు తెలుసుకోవాలి. మన దేశంలో ఉన్నటువంటి రాజ్యాధికార వ్యవస్థలు, పార్లమెంట్ వ్యవస్థలు మరియు అసెంబ్లీ, కమిషన్ అనేక రాజకీయ పార్టీల కార్యనిర్వాహక శాఖలలో పనిచేస్తున్న వారు ఎంత శాతం? అందులో బి సి ల శాతం ఎంత? రాజకీయ నాయకులలో అత్యధిక శాతం పదవులు అనుభవించే వారి శాతం ఎంత? అనేది తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశ జనాభాలో 75 శాతం మంది బీసీ కులాలకు చెందిన వారు. కానీ రాజ్యాధికారాన్ని అనుభవిస్తున్న వారిలో 75 శాతం మంది అగ్రవర్ణాలకు చెందినవారే కావడం మరింత బాధాకరం. అగ్రవర్ణాలు శాశ్వతంగా పాలించేలా బీసీ కులాలను అణిచివేతకు గురిచేస్తున్నారనడంలో సందేహం లేదు. జనాభా లెక్కలలో ఎస్సీ ఎస్టీ కులాల వారీగా లెక్కలు తీయడం వల్ల వారికీ సరైన రిజర్వేషన్లు దక్కుతున్నాయి. బి సి కులాలవారీగా ఎలాంటి లెక్కలు లేకపోవడం వల్ల రిజర్వేషన్ల వాటా శాతం కోల్పోవాల్సి వస్తుందనేది ముమ్మాటికీ నిజం. అన్ని రాష్ట్రాలలో ఇదే పరిస్థితి. ఎన్నికల సమయంలో మాత్రమే ఈ సరి మేము గెలిస్తే బిసి లకు రాజ్యాధికారం ఇస్తామని మురిపించి ఓట్లు దండుకుంటున్నారు తప్ప బిసి లకు ఎలాంటి అధికారాలు ఇవ్వడం లేదు.

**తెలంగాణలో బిసిలకు ప్రాధాన్యత కరువు:**

తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అనేకమంది బి సి లు. తెలంగాణ వస్తే తమ ఆకాంక్షలు నెరవేరి, విద్య, వైద్య, ఉద్యోగం ఉపాధి, ఆర్థిక స్వావలంబన లభిస్తుందని, తమ హక్కులకు రక్షణ కలుగుతుందని భావించి ఉద్యమాన్ని ఉధృతం చేయడమే కాకుండా పోలీస్ లాఠీ దెబ్బలకు వెనుతిరగకుండా, ఆత్మబలిదానాలకు కూడా లెక్కచేయకుండా అమరులైనారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వెన్నుదన్నుగా నిలిచి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నారు. అమరులంతా బీసీలే కావడం గమనార్హం. మృతుల కుటుంబాలకు కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవటం శోచనీయం. స్వరాష్ట్రం వస్తే తమకు సరైన న్యాయం జరుగుతుందని భావించిన బి సి లకు 2014 ఎలక్షన్ లో నాయకులు ఈసారి గెలిస్తే బి సి కుల గణన చేపడతామని హామిచ్చారు. కానీ నేటికీ హామీ నెరవేరలేదు. ఉద్యమానికి ఊపిరి గా నిలిచిన బి సి లకు ఎన్నికల్లో సరైన సీట్లు కేటాయించకుండా వివక్ష చూపింది. తొమ్మిదేండ్ల పాలనలో విసుగు చెందిన బి సి కుల సంఘాలు స్వాతంత్ర్యం వచ్చి 75 యేండ్లు దాటిన ఇంకెన్నాళ్లు అర్ధ బానిసలుగా బ్రతకాలి అనే ప్రశ్నలు మేధావుల్లో, యువతలో తలెత్తుతున్నాయి. అంతర్గత వివక్షను వ్యతిరేకిస్తూ రాజ్యాంగం సూచించిన తమ హక్కుల పరిరక్షణ కోసం, పాలనలో సరైన వాటా కోసం, సమిష్టి ఉద్యమాలు ఎంతైనా అవసరమని భావిస్తూ బి సి కుల సంఘాలన్నీ ఐక్యంగా, ఇక లక్ష్యంగా రాజకీయ ఉద్యమ వేదికలను ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నారు.

**పద్మశాలీయులకు రాజ్యాధికారంలో మొండిచేయి:**

భారతదేశంలో ఎంతో గొప్ప చారిత్రక నేపథ్యం ఉన్న పద్మశాలీయులు దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల్లో సుమారు 2 కోట్ల 20 లక్షల మంది ఉన్నారు. పద్మశాలి సంఘం గణాంకాల ప్రకారం ఒక్క తెలంగాణలోనే 22 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. ఇది అనధికారిక లెక్కల ప్రకారం మాత్రమే. అధికారిక లెక్కల ప్రకారం 23 లక్షల మంది ఓటర్లు ఉంటారు. నేటికీ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఓటర్లు ఉన్న పద్మశాలి రాజకీయంగా ఎదగలేక పోవడం బాధాకరం. రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే సత్తా ఒక్క పద్మశాలికే ఉందంటే అతిశయోక్తి కాదు. కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి నేతలకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చినా అగ్రకుల నాయకుల ఎత్తుగడలకు ముఖ్యమంత్రి కాలేకపోయారు. ఆ తర్వాత అగ్రవర్ణాల ఆధిపత్యం కోసం పద్మశాలీల కుల సంఘాలను విచ్ఛిన్నం చేసి వారిని ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడం తప్ప రాజకీయంగా ఎదగకుండా అణచివేశారు. ప్రత్యేక తెలంగాణ సాదించుకుంటే రాజకీయంగా ఎదుగుతామని భావించిన పద్మశాలీయులకు 9 ఏళ్ల పాలనలో ఎన్నో ఒడిదుడుకులు, ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. పద్మశాలి వర్గంలో ఉన్న మేధావులు, విద్యావంతులు, యువకులు బానిస బ్రతుకు బ్రతికే కన్నా పోరాడితే పోయేది ఏమి లేదని రాజ్యాధికార సాధన కొరకు మరియు 2023 ఎలక్షన్ లో పద్మశాలీయుల సత్తా చాటడం కోసం కుల సంఘాల్లాంటిని ఒకే వేదిక గా నిలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కనీసం ఈసారి అయినా అగ్రవర్ణాల నాయకులు పద్మశాలీయులను రాజకీయంగా ఎదగనిస్తారా లేదా అనేది ఎదురుచూడాల్సిన అవసరం ఉంది.

**రజకులకు రాజ్యాధికారంలో మొండిచేయి:**

తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమంలో ఇతర కుల వృత్తుల వారితో పాటు రజకులు కూడా తమ సంపూర్ణ సంఘీభావాన్ని ప్రదర్శించి రాష్ట్ర సాధనలో ప్రధాన భూమిక పోషించారు. సభ్య సమాజానికి రజకులు చేసిన సేవలు మరువలేనివి. దేశ సేవకులైన రజకులను బానిసలుగా మార్చిన పాపం అగ్రకుల నాయకులదే. ఆటు రాజ్యాధికారంలోను, మిగతా అన్నింటిలో సరైన గుర్తింపు ఇవ్వకుండా వారిని కేవలం ఓటు బ్యాంకు గానే వినియోగించుకున్నారు తప్ప వారికి ఎలాంటి ప్రయోజనాత్మకమైన పథకాలు గానీ ప్రాధాన్యత గానీ ఇవ్వడంలేదు. ప్రతి రజకుడి ఇంటికి ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి యేండ్లు గడిచిన ఇప్పటికి పూర్తి స్థాయిలో అమలుకాలేదని రజక సంఘాలు వాపోతున్నాయి. ఎంతో కష్టపడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రంలో సరైన ప్రాధాన్యత ఇవ్వడంలేదని తమ హక్కుల పరిరక్షణ కొరకు రజక సంఘాలు కూడా రాజ్యాధికారం కోసం రాజకీయ యుద్ధ భేరీ సమావేశాలు నిర్వహించాలని కోరుకుంటున్నాయి. 2023 ఎలక్షన్ లో రాజ్యాధికార దిశ గా ముందుకు అడుగులువేయాలని భావిస్తున్నారు.

**రాజ్యాధికారమే లక్ష్యంగా కుమ్మరివృతి సంఘాలు:**

పర్యావరణానికి ముప్పు కలిగించడంతో పాటు సమస్త జీవరాసులపై దుష్ప్రభావం చూపే ప్లాస్టిక్ వస్తువులు విరివిగా మార్కెట్లను ముంచెత్తుతుండడంతో కుమ్మరులు తయారు చేసే మట్టి పాత్రలకు ఆదరణ కరువైంది. కుమ్మరులు ఒకప్పుడు ఊరి చెరువులోనుండి తామేస్వయంగా మట్టితెచ్చుకుని తక్కువ ఖర్చుతో కుండను తయారు చేసినప్పటికీ అప్పట్లో బాగా గిరాకీ ఉండడంతో లాభసాటిగా ఉండేది. కానీ ఈరోజుల్లో రోజంతా కష్టపడి కుండలు చేస్తే కనీసం రోజుకు 200 రూపాయలు కూడా గిట్టుబాటు కావడం లేదు. అయినాసరే వృత్తిపై మమకారంతో అమ్ముకుందామంటే గిరాకీ ఉండడం లేదు. బతుకుదెరువు కోసం ఇతర వృత్తులపై ఆధారపడి జీవనం సాగించాల్సిన పరిస్థితులు నెలకొనడంతో వృత్తినే నమ్ముకున్న కుమ్మరి జీవితం నేడు అగమ్యగోచరంగా తయారైంది. ఎంతో కళానైపుణ్యంతో కూడుకున్న కుమ్మరి వృత్తి ఆదరణ కరువై ఇలా అంతరించిపోవడం అత్యంత బాధాకరమైన విషయం. ఇవ్వాళ కుమ్మరి వృత్తి జీవితం కుదేలయింది. స్టీల్, ప్లాస్టిక్, జర్మన్ సిల్వర్ వినియోగం విపరీతం గా పెరిగిపోవడంతో ఖాళీ కడుపులతో వెలవెల బోతోంది. కాలచక్రంతో పోటీపడలేక మట్టి కుండ కనుమరుగైపోతోంది ప్రభుత్వాల చేయూత లేక చేతి వృత్తులు కనుమరుగవుతుంటే కనీసం వారికి సరైన ఉపాధి హామీ కల్పించలేని పరిస్థితి. కుమ్మరి వృత్తికి ఎలాంటి పథకాలు లేకపోవడం శోచనీయం. కుమ్మరి వృత్తిదారులు మాకు అన్నిటిలోను అన్యాయమే జరిగిదంటూ మా హక్కులు మాకు కావాలంటూ రాజ్యాధికార దిశగా అడుగులువేస్తున్నారు. కుమ్మరి సంఘాలు ఏక తాటిపై నడవాలని భావిస్తున్నాయి.

**రాజ్యాధికారమే లక్ష్యంగా గౌడ సంఘాలు:**

నేడు మద్యం అమ్మకాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో లిక్కర్,బీర్, బ్రాంది, విస్కీ, రమ్ము, శీతల పానియాలు (థమ్స్ అప్, కోకోకొలా, స్ప్రైట్, మాజా) అనేకం రావటం వలన కల్లు తాగేవారి సంఖ్య గణనీయంగా తగ్గింది. అందు ఫలితంగా దీనిపై ఆధారపడ్డ లక్షలాదిమంది గీతకార్మికుల బ్రతుకులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. అందుకు కారణం ప్రభుత్వమే. ఎందుకంటే ప్రైవేటు సంస్థలు శీతల పానీయాలమీద పత్రికలు,టీవీ లలో గుప్పించి ఆకట్టుకుంటుంటే ప్రభుత్వం మాత్రం కల్లు ఆరోగ్యానికి ఏ విధమైన మేలుచేస్తుందో ప్రజలకు అడ్వర్ టైజ్‌మెంటుల రూపంలో చెప్పకపోవడం ఇందుకు ముఖ్యకారణం అనే చెప్పాలి. నేటియువత మద్యానికిఇచ్చిన ప్రాధాన్యత కల్లుకు ఇవ్వక పోగా దానిని చులకన చేసి చూడటం అత్యంత బాధాకరమైన విషయం. అంతేగాక వ్యవసాయం వంటి ఇతర రంగాల్లో అభివృద్ధి సాదించినప్పటికీ మారుతున్న కాలానికి అనుగుణంగా కల్లుగీత వృత్తిలో ఎలాంటి ఆధునిక పద్ధతులను, విధానాలను తీసుకురాకపోవడంతో ఆ వృత్తి దెబ్బతింటోంది. ప్రభుత్వం పట్టించుకోనప్పటికీ గౌడన్న తన సంప్రదాయ వృత్తిని బ్రతికించుకోవడానికి ఎంతో ప్రయాసపడుతున్నాడు. కల్లుగీత కార్మికుల పరిష్కారానికి నోచుకోని సమస్యలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణ ఏర్పాటు తర్వాత గౌడాన్న చెట్టుపైనుండి పడి చనిపోతే వారి కుటుంబానికి 5 లక్షల నష్ట పరిహారం అందచేయటం సంతోషకరమైన విషయమే అయినప్పటికీ మేము బ్రతుకున్నపుడే మంచి మార్గాన్ని చూపే పథకాలుంటే బాగుంటుంది అనే ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. 2023 ఎలక్షన్ లో రాజ్యాధికార దిశ గా ముందుకు అడుగులువేయాలని భావిస్తున్నారు.. తెలంగాణ ఉద్యమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న బీసీ కులాలు తమ అస్తిత్వాన్ని పక్కనపెట్టి ఎలాంటి స్వార్థం లేకుండా చిత్తశుద్ధితో ఉద్యమంలో పాల్గొన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను పట్టించుకోకుండా బీసీ వ్యతిరేక ధోరణి అవలంబిస్తూ వచ్చింది. బి సి లకు టిక్కెట్ల పంపకం లో కూడా పూర్తి వ్యతిరేకత చూపింది.


**గుర్తింపు నోచుకోని నాయి బ్రాహ్మణుల వృత్తి:**

2019 లో కరోనా మహమ్మారి ప్రభావంతో వృత్తినే నమ్ముకున్న నాయిల నాయీ బ్రాహ్మణుల జీవితం ఒక్కసారిగా దారితప్పినట్లైంది. హెయిర్ కటింగ్ సెలూన్ లకు గిరాకీ లు లేక తీవ్రమైన ఆర్థిక సంక్షోభానికి గురై షాపులకు కిరాయిలు అద్దె మరియు కరెంటు బిల్లులు కూడా చెల్లించలేని పరిస్థితులను ఎదుర్కొన్నారు. ఇదిలా ఉండగా కార్పొరేట్, ఆన్ లైన్ లో సేవలపేరుతో "అర్బన్ క్లాప్" లాంటి పలు సంస్థలు ఉనికి లోకి రావడంతో ఈ వృత్తే జీవనం సాగించే సాధారణ నాయీ బ్రాహ్మణులు మరింత ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే దాదాపు అన్ని కులవృత్తులు కనుమరుగైపోయినా.. వీరు మాత్రం అచంచలమైన ధైర్యంతో వృత్తిని కాపాడుకుంటూనే ఉన్నారు. ఏదేమైనా కులవృత్తులనే నమ్ముకుని అరకొర సంపాదనతో సాధారణ జీవితాలను నెట్టుకొచ్చే బడుగు జీవులతోబడా కార్పోరేట్ సంస్థలు పోటీ పడి వారి నోటి ముందు కూడును లాక్కోవడం అత్యంత శోచనీయం. ఇతర వృత్తి రాక, వంశపారంపర్య వృత్తిపై మమకారం చంపుకోలేక, కుటుంబాన్ని పోషించలేక తీవ్ర మనోవేదనకు గురవుతుండగా కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఇతర కుల వృత్తుల వారితో పాటు నాయీ బ్రాహ్మణులు కూడా తమ సంపూర్ణ సంఘీభావాన్ని తెలిపి రాష్ట్రాన్ని "బంగారు తెలంగాణ" గా మారుస్తానన్న ముఖ్యమంత్రి వాగ్దానం ఎప్పుడెప్పుడు నెరవేరుతుందా అని వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. సభ్య సమాజానికి నాయీ బ్రాహ్మణులు చేస్తున్న సేవలను ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారి ఇక్కట్లను రూపుమాపేందుకు పటిష్టమైన ప్రణాలికను రూపొందించి ఆదుకోవాలని నాయీ బ్రాహ్మణులు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

**మా ఓట్లు మా వాళ్ళకే, మా వాటా మాకే:**

మా ఓట్లు మాకే, మా సీట్లు మాకే అనే నినాదంతో బీసీ సంఘాలన్నీ ఏకం కావడానికి సిద్ధపడుతున్నాయి. అగ్రవర్ణాల ఆధిపత్యంతో అణచివేతకు గురవుతున్న బీసీలంతా ఒకే గొంతుకతో రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని పలు బీసీ సంఘాలు సంకేతాలిస్తున్నాయి. రానున్న ఎన్నికల్లో బీసీల సత్తా చాటేందుకు కులాల వారీగా రాజకీయ పోరుబాట పట్టే సంఘాలు ఇప్పటి నుంచే సమావేశమవుతున్నాయి. ఏదిఏమైనా బీసీ ప్రజలంతా ఒక్కటిగా ఉండి హక్కుల పరిరక్షణ కోసం పోరాడితేనే రాజ్యాధికారం దక్కుతుందనేది జగమెరిగిన సత్యం.

లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు వచ్చినపుడు మాత్రమే బీసీలకు రాజ్యాధికారం అంశం మరియు బీసీ కుల గణన విషయం తెరపైకి వస్తున్నాయి. ఎన్నికల తర్వాత ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారు. మళ్ళీ ఐదేండ్ల తర్వాత ఎదో ఒక ఆశ చూపి ఓట్లు దండుకుంటున్నారు. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ కుల గణన ప్రక్రియను ప్రారంభించి బీసీలకు రాజ్యాధికారం అందించేలా కృషి చేయాలనీ ముక్తకంఠంతో దేశవ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాలన్నీ కోరుకుంటున్నాయి.




వ్యాసకర్త

కోట దామోదర్

మొబైల్: 9391480475


## భారీగా దొరికిన నకిలీ సర్టిఫికెట్లు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

హైదరాబాద్ ఓల్డ్ సిటీ కేంద్రంగా వివిధ యూనివర్సిటీ లు, కాలేజీలకు చెందిన ఫేక్ సర్టిఫికెట్ల ను అమ్ముతున్న ముగ్గురు ముఠా సభ్యులను సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వీరి వద్ద నుండి దేశంలోని వివిధ యూనివర్సిటీలకు చెందిన 467నకిలీ సర్టిఫికెట్లు 2లాప్ టాప్ లు, 40 సెల్ ఫోన్లు, 8 సిమ్ కార్డులు ,100 పేజీల విద్యార్థుల డేటా, మారుతి ఆల్టో కారుతో పాటు ఓపెన్ ప్లాట్ డాక్యుమెంట్లు,12వేల నగదు స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గుంటూరు జిల్లాకి చెందిన నాగార్జున కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాద్ వలస వచ్చాడు. దిల్‌సుఖ్‌నగర్‌లో నివసిస్తూ అర్జున్ అకాడమీ నెలకొల్పాడు. గోపి రెడ్డి జ్యోతి ని మేనేజర్ గా నియమించాడు. నరేష్ గౌడ్ అనే వ్యక్తిని మధ్యవర్తిగా ఏర్పరచుకొని నాగార్జున అకాడమీ పేరుతో ఓపెన్ స్కూల్, ఓపెన్ కాలేజి, ఓపెన్ యూనివర్సిటీ చేయాలనుకునే వారికి తరగతులు నిర్వహిస్తున్నారు.2019 లో గుంటూరుకి చెందిన జ్యోతి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని ప్లాన్ వివరించింది. అందుకోసం నకిలీ సెర్టిఫికట్ తయారీ చేసి అమ్మకాలు చేపడతామని నాగార్జునకి తెలిపింది. నకిలీ సెర్టిఫికట్ల తయారీ కోసం పశ్చిమ బెంగాల్‌కి చెందిన అరవింద్, చిన్నయ్య బిస్వాస్ సహకారం కోరింది. ఇద్దరు కలిసి నల్లకుంట కి చెందిన నరేష్ ని జత కలుపుకొని ఓపెన్ డిగ్రీ కళాశాలని యధావిధిగా నడిపిస్తున్నారు.

నకిలీ సెర్టిఫికట్లు కావాలనుకున్న వారిని గుర్తించి తమ వద్దకు తీసుకువస్తే కమిషన్ ఇస్తామని చెప్పారు. అదే సమయంలో టెలీ కాలర్ లను ఏర్పాటు చేసి ఓపెన్ డిగ్రీ కోసం ప్రయత్నాలు చేసే వారిని గుర్తించేవారు. ఈ కేటుగాళ్లు వారికి మాయమాటలు చెప్పేవారు. పరీక్షలు రాయకున్నా దేశ వ్యాప్తంగా ఉన్న సుమారు 24 యూనివర్శిటీలలో డిగ్రీ పాసైనట్లు సెర్టిఫికట్‌లు అందిస్తామని నమ్మించేవారు. యువకుల అవసరాన్ని బట్టి డబులు డిమాండ్ చేస్తూ సంపాదిస్తున్నారు. విశ్వసనీయ సమాచారంతో మీర్ చౌక్ పోలీసులు, సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి ఫేక్ సర్టిఫికెట్లు, ఫోన్లు, నగదు, ఓపెన్ ఫ్లాట్ డాక్యుమెంట్స్ ఓ కార్ సీజ్ చేసి, నిందితులను అరెస్ట్ చేశారు. వారిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. ఈ కేసుపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలపై ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ఉపాధ్యాయుల బదిలీలపై కేసీఆర్ ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తుది తీర్పుకు లోబడి బదిలీలు ఉండాలని తెలంగాణ సర్కారుకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. టీచర్ బదిలీలపై మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు సవరించింది. టీచర్ యూనియన్ నేతలకు 10 అదనపు పాయింట్లను హైకోర్టు తప్పు పట్టింది. యూనియన్ నేతలకు అదనపు పాయింట్లు ఇవ్వకుండానే బదిలీలకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఉపాధ్యాయుల దంపతులకు అదనపు పాయింట్లు కేటాయించడానికి తెలంగాణ ప్రభుత్వానికి అనుమతి ఇస్తున్నట్లు హైకోర్టు వెల్లడించింది. భార్యాభర్తలు కలిసి ఉండాలన్నది నిబంధన ఉద్దేశమని హైకోర్టు తెలిపింది. తుది తీర్పుకు లోబడే బదిలీలు ఉంటాయని హైకోర్టు స్పష్టం చేసింది.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215